
# ముత్యం

News Website (https://.mutyam.in) వార్తల వెబ్సైట్




For full details click here

## National constitution Day - 26th November

రాజ్యాంగం రాయడానికి 2సంవత్సరాల 11నెలల 18రోజులు పట్టింది కనీసం మనం ఈ ఒక్క రోజు రాజ్యాంగంలోని కొన్ని ముఖ్య అంశాలనీ చదువుదాం...

భారత రాజ్యాంగం

సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్యసమరయోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత్‌గా అవతరించింది. ఆ తర్వాత ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుండాలి. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సార్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి.

అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దీనికి కారణం... దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకుగురైన వర్గాలు... తదితరులున్నారు. వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన ఒక సవాల్‌లాంటిదే. ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారథిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు.

రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం

రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది.

భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది.

**1950** జనవరి **26** న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారత దేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం గా అవతరించింది.

ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినంగా జరుపుకుంటారు.

భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో కూడా నిర్దేశిస్తోంది.

"రాజ్యాంగ పరిషత్"

భారత రాజ్యాంగాన్ని తయారు చెయ్యడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసారు. ఈ సభలో సభ్యులను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. సభ్యుల కూర్పు ఇలా ఉన్నది:

రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నికైన సభ్యులు: **292**

భారత్ సంస్థానాల నుండి ఎన్నికైన సభ్యులు: **93**

ఛీఫ్ కమిషనర్ ప్రావిన్సుల ప్రతినిధులు: **4**

ఈ విధంగా మొత్తం సభ్యుల సంఖ్య **389** అయింది. అయితే, మౌంట్‌బాటెన్ యొక్క జూన్ **1947** నాటి దేశ విభజన ప్రణాళిక కారణంగా ఈ సభ్యుల సంఖ్య **299**కి తగ్గిపోయింది.

రాజ్యాంగ సభ మొదటి సమావేశం ఢిల్లీలో ఇప్పటి పార్లమెంటు భవనపు సెంట్రల్ హాలులో **1946**, డిసెంబర్ **9** న జరిగింది.మొత్తం **211** మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అందులో **9** మంది మహిళలు.

డా.సచ్చిదానంద సిన్‌హాను సభకు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.

**1947** ఆగష్టు **14** రాత్రి రాజ్యాంగ సభ సమావేశమై, కచ్చితంగా అర్ధరాత్రి సమయానికి స్వతంత్ర భారత శాసన సభగా అవతరించింది.

రాజ్యాంగం రాతప్రతిని తయారు చెయ్యడం కొరకు **1947** ఆగష్టు **29** న రాజ్యాంగ సభ ఒక డ్రాఫ్టు కమిటీని ఏర్పాటు చేసింది. డా.బి.ఆర్.అంబేద్కర్ ఈ కమిటీకి అధ్యక్షుడు.

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం: **2** సంవత్సరాల, **11** నెలల, **18** రోజులు.

రాజ్యాంగ సభ **11** సార్లు, **165** రోజుల పాటు సమావేశమైంది.ఇందులో **114** రోజులు రాజ్యాంగం రాతప్రతిపై వెచ్చించింది.

రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు **7,635** సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో **2,473** ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.

భారత రాజ్యాంగాన్ని **1949** నవంబర్ **26**న సభలో ఆమోదించారు. **1950** జనవరి **24**న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. మొత్తం **284** మంది సభ్యులు సంతకాలు చేసారు.

**1950** జనవరి **26**న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటుగా మారింది.

**1952**లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది.

భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. అవతారిక, **448** అధికరణాలు, **12** షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది.

రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది.

పౌరులకు, భారత రాజకీయ వ్యవస్థకు సంబంధించి కింది వాటిని సూత్రీకరించింది:

ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ

బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ

ప్రాథమిక విధులు

భారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులు

ఆదేశ సూత్రాలు

ద్విసభా విధానం

భాషలు

వెనుకబడిన సామాజిక వర్గాలు

అవసరమైనపుడు రాజ్యాంగాన్ని సవరించుకోడానికి వెసులుబాటు కలిగిస్తూ, సవరణ విధానాన్ని కూడా నిర్దేశించింది.

అవతారిక

రాజ్యాంగంలో అవతారిక ప్రముఖమైనది. రాజ్యాంగ నిర్మాణం ద్వారా భారతీయులు తమకు తాము అందివ్వదలచిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల తమ నిబద్ధతను, దీక్షను ప్రకటించుకున్నారు.

భారత ప్రజలమైన మేము, భారత్‌ను సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పరచాలని, దేశ పౌరులందరికీ కింది అంశాలు అందుబాటులో ఉంచాలని సంకల్పించాము:

సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం;

ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, మతావలంబన స్వేచ్ఛ;

హోదాలోను, అవకాశాలలోను సమానత్వం;

వ్యక్తి గౌరవాన్ని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడి సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పుతామని కూడా దీక్షాబద్ధులమై ఉన్నాము;

**1949** నవంబర్ **26**వ తేదీన మా రాజ్యాంగ సభలో ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి, ఆమోదించి, మాకు మేము సమర్పించుకుంటున్నాము.

మొదట్లో అవతారికలో భారత్‌ను సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. అయితే **42**వ రాజ్యాంగ సవరణలో భాగంగా ఇది సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మారింది.

ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించిన అంశాలు

భారత రాజ్యాంగానికి **1935** భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ అనేక అంశాలు ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. వాటిలో ముఖ్యమైనవి

ఏక పౌరసత్వం--బ్రిటన్

పార్లమెంటరీ విధానం--బ్రిటన్

స్పీకర్ పదవి--బ్రిటన్

భారతదేశంలో ప్రాథమిక హక్కులు--అమెరికా

సుప్రీం కోర్టు--అమెరికా

న్యాయ సమీక్షాధికారం--అమెరికా

భారతదేశంలో ఆదేశిక సూత్రాలు--ఐర్లాండ్

రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి--ఐర్లాండ్

రాజ్యసభ సభ్యుల నియామకం--ఐర్లాండ్

భారతదేశంలో ప్రాథమిక విధులు--రష్యా

కేంద్ర రాష్ట్ర సంబంధాలు--కెనడా

అత్యవసర పరిస్థితి--వైమర్ (జర్మనీ)

భారత రాజ్యాంగం లోని షెడ్యూళ్ళు

భారత రాజ్యంగ రూపకల్పన సమయంలో **8** షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం **12** షెడ్యూళ్ళు ఉన్నాయి.

**1951**లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా **9** వ షెడ్యూల్ ను చేర్చగా, **1985**లో **52** వ రాజ్యాంగ సవరన ద్వారా రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి కాలంలో **10** వ షెడ్యూల్ ను రాజ్యాంగంలో చేర్చారు.

ఆ తర్వాత **1992**లో **73, 74** రాజ్యాంగ సవరణల ద్వారా **11** మరియు **12** వ షెడ్యూళ్ళను చేర్చబడింది.

**1** వ షెడ్యూల్ **.......**భారత సమాఖ్యలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు

**2** వ షెడ్యూల్ **......**జీత భత్యాలు

**3** వ షెడ్యూల్ **......**ప్రమాణ స్వీకారాలు

**4** వ షెడ్యూల్ **......**రాజ్యసభలో రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్ల విభజన

**5** వ షెడ్యూల్ **......**షేడ్యూల్ ప్రాంతాల పరిపాలన

**6** వ షెడ్యూల్ **......**ఈశాన్య రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాల పరిపాలన

**7** వ షెడ్యూల్ **......**కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన

**8** వ షెడ్యూల్ **......**రాజ్యాంగం గుర్తించిన **22** భాషలు

**9** వ షెడ్యూల్ **......**కోర్టుల పరిధిలోకి రాని కేంద్ర, రాష్ట్రాలు జారీ చేసిన చట్టాలు

**10** వ షెడ్యూల్ **......**పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం

**11** వ షెడ్యూల్ **......**గ్రామ పంచాయతిల అధికారాలు

**12** వ షెడ్యూల్ **......**నగర పంచాయతి, మునిసిపాలిటిల అధికారాలు

సవరణలు

రాజ్యాంగంలో మార్పులకు, చేర్పులకు, తొలగింపులకు సంబంధించి పార్లమెంటుకు రాజ్యాంగం అపరిమితమైన అధికారాలిచ్చింది. రాజ్యాంగం నిర్దేశించినదాని ప్రకారం సవరణలను కింది విధంగా చెయ్యాలి:

పార్లమెంటు ఉభయసభల్లోను సవరణ బిల్లు ఆమోదం పొందాలి.

సభలో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల ఆధిక్యత, మరియు మొత్తం సభ్యుల్లో సాధారణ ఆధిక్యతతో మాత్రమే బిల్లు ఆమోదం పొందుతుంది.

అయితే ప్రత్యేకించిన కొన్ని అధికరణాలు, షెడ్యూళ్ళకు సంబంధించిన సవరణల బిల్లులు పార్లమెంటు ఉభయసభలతో పాటు రాష్ట్రాల శాసనసభల్లో కనీసం సగం సభలు కూడా ఆమోదించాలి.

పై విధానాల ద్వారా ఆమోదం పొందిన బిల్లులు రాష్ట్రపతి సంతకం అయిన తరువాత, సంతకం అయిన తేదీ నుండి సవరణ అమలు లోకి వస్తుంది.

**2012** ఏప్రిల్ వరకు రాజ్యాంగానికి **100** సవరణలు జరిగాయి. అవతారికలోను, సవరణ విధానంలోను కూడా సవరణలు జరిగాయి.


https://a1pelli.com
( వివాహ పరిచయ వేదిక)



★ పద్మశాలి, రెడ్డి మరియు నాయుడు కులాల వారికి అత్యంత నమ్మకమైన మ్యాట్రిమోనియల్ సర్వీస్.

★ లోకల్, రీజినల్ , ఇతర రాష్ట్రాల మరియు NRI ప్రొఫైల్స్, లక్షల నుంచి కోట్ల జీతములు కల ప్రొఫైల్స్ మన దగ్గర వున్నవి.

★ పదుల, వందల ప్రొఫైల్స్ కాకుండా వేల ప్రొఫైల్స్ నుంచి మీకు నచ్చిన మీకు అన్నిరకాలుగా సరిజోడి అయిన జీవిత భాగస్వామిని ఎన్నుకోండి.

★ మాట్రిమోనియల్ సర్వీస్‌ను వ్యాపారంలా కాకుండా, అన్నిరకాలుగా సరి జోడి అయిన రెండు జీవితాలను కలిపే అత్యంత పవిత్ర కార్యముగా భావించుచూ, సేవలో నేను సైతం అంటూ, అత్యంత సేవాభావంతో పనిచేస్తున్న సంస్థ.

★ వెబ్సైటు మరియు ఆపరేటర్ చార్జెస్ మాత్రమే స్వీకరిస్తూ, అత్యంత సేవాభావంతో పనిచేస్తున్న నమ్మకమైన మ్యాట్రిమోనియల్ సర్వీసు.

★ వివాహం జీవితములో ఒకే సారి జరుగుతుంది. జీవిత భాగస్వామిని నిర్ణయించుకోవడములో, అత్యంత జాగరూకతతో వుంటూ నమ్మకమైన మా సంస్థ సహాయం తీసుకోవలసినదిగా కోరడమైనది.


https://a1pelli.com
8500 344 377


ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన
ప్రతీ ఇంటికి సోలార్ ప్యానల్స్
మీ ఇంటికి 3 కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ పెట్టించుకోండి,
ప్రతి నెల 300 యూనిట్స్ వరకు మీ విద్యుత్ బిల్లు నుండి మినహాయింపు పొందండి
మరియు కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 78,000 సబ్సిడీని పొందండి.
సోలార్ ప్యానల్స్ యొక్క వారంటీ 25 సం॥రాలు
ఇన్వేర్టర్ వారంటీ 8 సం॥లు
సోలార్ సబ్సిడీ వివరములు
New Residential Rooftop Solar Scheme
Subsidy under PM SURYA GHAR : MUFT BIJLI YOJANI
నెలసరి నెలవారి విద్యుత్ వినియోగం యూనిట్లు
సోలార్ రూఫ్ టాప్ ఫాంట్ కెపాసిటీ
సబ్సిడి
పైకప్పు మీద నీడ పడకుండా కావలసిన స్థలం
1-125
1KW
RS. 30000/-
70 అడుగులు
126-250
2 KW
RS. 60000/-
130 అడుగులు
251-350
3 KW
RS. 78000/-
200 అడుగులు
ఆసక్తి కలవారు సంప్రదించండి
పవన్ బ్యాటరీస్ ఇన్వర్టర్స్ & సోలర్స్
షెల్టాన్ హోటల్ దగ్గర, పెట్రోల్ బంక్ ప్రక్కన కాంప్లెక్స్ రోడ్, రాజమహేంద్రవరం.
Cell : 98491 98181 - 92481 91234
Terms & Conditions Apply
సోలార్ ఆన్‌గ్రిడ్ సిస్టం కొరకు బ్యాంకు లోన్ సౌకర్యం కలదు, వడ్డీ 7%మాత్రమే


G. Suresh Kumar
98491 98181
92481 91234
PAVAN BATTERIES, INVERTERS AND SOLARS
SALES & SERVICE
We deals Higher KW online UPS
EXIDE
SHOWROOM
# 77-8-3, Near Shelton Hotel, Beside Petrol Bunk,
R.T.C. Complex Road, Thadithota, Rajamahendravaram.


G. Suresh Kumar
98491 98181
92481 91234
PAVAN SOLARS
Rooftop solutions for home owners
Solar Fencing
LUMINOUS
SOLAR
Solar water heaters
Adding green energy to your life
Plase call for free site visit &
3D Designing of your rooftop solar
సోలార్ సబ్సిడీ కలదు
సోలార్ రూఫ్ టాప్
సోలార్ ఆన్‌గ్రిడ్ సిస్టమ్
సోలార్ ఆఫ్ గ్రిడ్ సిస్టమ్
మీ ఇంటికి 3 కిలోవాట్ సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ పెట్టించుకోండి, ప్రతి నెల 300 యూనిట్స్ వరకు మీ విద్యుత్
బిల్లు నుండి మినహాయింపు పొందండి మరియు కేంద్ర ప్రభుత్వం నుండి రూ.78,000 సబ్సిడీని పొందండి.
Near Shelton Hotel, Beside Petrol Bunk, R.T.C. Complex Road, Thadithota, Rajamahendravaram.


సంక్రాంతి శుభకాంక్షలు...
9533681810
9949781508
శశిరేఖ జ్యూయలర్స్
తెల్లగాంధి బొమ్మ ఎదురు, సంతబజార్
చీరాల - 523 157
91.6 KDM



ADVANCED AYURVEDA CENTRE
SINCE 1989
SUMANA
ANO RECTAL HOSPITAL
(AN EXCLUSIVE SUPERSPECIALITY CENTRE FOR KHARASUTRA & KSHARAKARMA)
Your Health is our Priority
Chief Consultant
Dr. M.Bhaskar Rao
BAM.S. (Gold Medalist), MD. (Ay.)
Dip. in Plant Drugs (S.VU), Ph.D., (NIA, Jaipur)
Ay. Consultant/Surgeon / Professor (Retd)
GURU-CRAV- Ministry of AYUSH Govt. of India New Delhi
(Trained in the University of New South Wales-Sydney, Australia)
Young Investigator's Awardee, Kyoto-JAPAN 2002
Young Investigator's Awardee, Nagasaki-Japan 2006,
Travelling Grant Awardee-lawate Japan 2007
Young Investigator's Awardee Tokyo Japan-2009
TTD'S S V AY College, Tirupati-517501, A.P.
Author of:
ARSHAS A Monograph on Haemorrhoids
RECENT ADVANCES ON KSHARASUTRA
LEECH APPLICATION IN AYURVEDA
TEXT BOOK OF SURGERY IN AYURVEDA
KSHARASUTRA CD
LEECH APPLICATION-CD
AGNIKARMA-CD
Services Available
Ksharasutra treatment for Piles, fistula, Fissure (W.H.O occepted procedure)
Panchakarma
Leech Therapy
Basthi treatment
Agnikarma
Nasyakarma
Shirodhaara
Marmachikitsa
Research at Glance
Degenerative disorders
Hepatitis B
Complex fistula
Hydradenitis suppurativa
Chronic Skin disorders.
Nadi Pariksha (Pulse Diagnosis)
Special Care for:
Reccurent high anal fistula
Vagino-rectal fistula
Multiple disc prolapses
Complex Fistula
Cervical spondylosis
O.A of knee joints
Allergic disorders
Bronchial Asthma
Chronic Bronchitis
Hepatitis B and Others
M.Sunanda
Managing Director
Pharmacy Incharge
For Appointment Call: 0877-2226983, 2232231, Cell: +91 98491 47330
#345/B, Tatanagar, Tuda Office Road, Tirupati, A.P.-517501




ప్రొ : వి. లక్ష్మి నారాయణ
సెల్ : 9440196425
ఫోన్ : 08621-225275
08621-225966
VLN
లక్ష్మీ నారాయణ
916 KDM జ్యూయలరీ
బజారువీధి, పాదలకూరు. నెల్లూరు జిల్లా.


CP PLUS
Intelligent Security Systems
upar wala sab dekh raha hai
AUTHOIRZED DEALER
EXCULSIVE FOR CCTV CAMERA'S
RAGHU COMPUTERS
SALES & SERVICES
CCTV CAMERS | DVR | NVR
IP CAMS | POE SWITCH
CABLES | ETC,.
9704204172, 8977079082
raghucomputersatp@gmail.com
# 14/264 - 2, DCMS ROAD, KAMALA NAGAR, ANANTAPURAM .


Prop : S. Raghavendra
RAGHU COMPUTERS
SALES & SERVICES
# 14/264 - 2, DCMS ROAD, KAMALA NAGAR, ANANTAPURAM .
All Multi Brand Store
COMPUTERS
LAPTOP
PRINTERS
CCTV CEMERS
ACCESSORIES
CARTRIDGES RE-FILLING
9704204172, 8977079082
raghucomputersatp@gmail.com


Real Estate property's
Sale / Rent made easy at
https://a1estate.in
https://a1estate.in